## ఎనిమిదవ పాఠం
## الدرس الثامن

## కలిమయే తౌహీద్ నిబంధనలు 3/3
## شروط كلمة التوحيد ٣/ ٣

**6- ఇఖ్లాస్ (చిత్తశుద్ధి):** మనిషి తాను చేసే ప్రతి పనిని సంకల్ప పరంగా షిర్క్ దరిదాపులకు అతీతంగా ఉంచుటయే ఇఖ్లాస్, అంటే సర్వ పనులు, మాటలు కేవలం అల్లాహ్ సంతృప్తి కొరకు, ఆయన ప్రసన్నత పొందుటకే చేయాలి. అందులో ఏ మాత్రం ప్రదర్శనబుద్ధి, పేరు ప్రఖ్యాతుల కాంక్ష, ప్రాపంచిక లాభోద్దేశ్యం, స్వార్థం ఉండకూడదు. ఇంకా ఆ పని అల్లాహ్ యేతరుని ప్రేమలో, అల్లాహ్ మార్గానికి విరుద్ధంగా ధార్మిక పెద్దల లేదా ఇతర వర్గాల పక్షంలో ఉండకూడదు. కేవలం అల్లాహ్ అభీష్టాన్ని మరియు పరలోక సాఫల్యాన్ని పొందుట కొరకే చేయాలి. ఎవరి నుండైనా ప్రతిఫలాన్నిగానీ, కృతజ్ఞతలనుగానీ ఆశిస్తూ వారి వైపునకు మనసు మరలకూడదు. సూర జుమర్ (39: 3)లో ఇలా ఆదేశించడం జరిగింది:

﴿ أَلَا لِلهِ الدِّينُ الخَالِصُ ﴾ [الزُّمر:٣]

**{జాగ్రత్త! ధర్మం ప్రత్యేకంగా అల్లాహ్ కు చెందిన హక్కు మాత్రమే}.**

﴿ وَمَآ أُمِرُوٓاْ إِلَّا لِيَعۡبُدُواْ ٱللَّهَ مُخۡلِصِينَ لَهُ ٱلدِّينَ حُنَفَآءَ ﴾ (البينة ٥)

**{వారు అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించాలని, పూర్తి ఏకాగ్రతతో తమ ధర్మాన్ని ఆయన కొరకే ప్రత్యేకించు-కోవాలని ఆదేశించటం జరిగింది}. (బయ్యిన 98: 5).**

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించారని, ఇత్బాన్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు:

(فَإِنَّ اللهَ قَدْ حَرَّمَ عَلَى النَّارِ مَنْ قَالَ لَا إِلَهَ إِلَّا اللهُ يَبْتَغِي بِذَلِكَ وَجْهَ الله).

"అల్లాహ్ అభీష్టాన్ని మాత్రమే పొందుటకు 'లాఇలాహ ఇల్లల్లాహ్' చదివిన వారిపై నిశ్చయంగా అల్లాహ్ నరకమును నిషేధించాడు". (బుఖారి 425, ముస్లిం 33).

**7- ముహబ్బత్ (ప్రేమ):** ఈ పవిత్ర వచనము మరియు దీనికి సంబంధించిన వాటి ప్రేమ. / ముస్లిం అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రేమించాలి./ వారిద్దరి ప్రేమ మరియు వారి ఆదేశాలు అందరి ప్రేమ, ఆదేశాలకు మించియుండాలి. / పూర్తి భయం, ఆశతో అల్లాహ్ ను ప్రేమించాలి. / అల్లాహ్ ప్రేమించువాటిని ప్రేమించాలి; ఉదా: మక్కా, మదీనా, మస్జిదులు, రమజాన్, జిల్ హిజ్జ తొలి దశ, ప్రవక్తలు, దైవదూతలు, సత్యవంతులు, షహీదులు, సాలిహీన్, నమాజ్, ఉపవాసాలు, జకాత్, హజ్, జిక్ర్, ఖుర్ఆన్ తిలావత్ లాంటివి. / అల్లాహ్ ప్రేమించువాటిని తన మనసు, కోరికలు ప్రేమించే వాటిపై ఆధిక్యతనివ్వాలి. / ఇంకా అల్లాహ్ అసహ్యించుకునేవాటిని అసహ్యించుకోవాలి; ఉదా: అవిశ్వాసం, పాపాలు (అశ్లీలత), అవిధేయతలను అసహ్యించుకోవాలి. అల్లాహ్ ఆదేశం గమనించండి:

﴿ يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا مَنْ يَرْتَدَّ مِنكُمْ عَنْ دِينِهِ فَسَوْفَ يَأْتِي اللهُ بِقَوْمٍ يُحِبُّهُمْ وَيُحِبُّونَهُ أَذِلَّةٍ عَلَى الْمُؤْمِنِينَ أَعِزَّةٍ عَلَى الكَافِرِينَ يُجَاهِدُونَ فِي سَبِيلِ اللهِ وَلَا يَخَافُونَ لَوْمَةَ لَائِمٍ ذَلِكَ فَضْلُ اللهِ يُؤْتِيهِ مَنْ يَشَاءُ وَاللهُ وَاسِعٌ عَلِيمٌ ﴾ [المائدة:٥٤]

**{ఓ విశ్వాసులారా! మీలో ఎవరయినా సరే తమ ధర్మం నుంచి తిరిగిపోతే, అల్లాహ్ త్వరలోనే మరో జాతి వారిని తీసుకువస్తాడు. అల్లాహ్ వారిని ప్రేమిస్తాడు, వారు అల్లాహ్‌ను ప్రేమిస్తారు. వారు విశ్వాసుల పట్ల మృదు స్వభావులుగానూ, అవిశ్వాసుల పట్ల కఠినులుగానూ ఉంటారు. వారు అల్లాహ్ మార్గంలో పోరాడుతారు. నిందించేవారి నిందలను వారు ఏమాత్రం పట్టించుకోరు. }. (మాఇద 5: 54).**